MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
GHMC hmda Growing Global TS-bPASS
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 29-6-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# శరవేగంగా విస్తరిస్తున్న చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధిపై మునుగోడు క్యాంపు కార్యాలయంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్

- 2011 జనాభా లెక్కల ప్రకారం పట్టణ జనాభా 31263, ప్రస్తుతం లక్షకు పైనే, రాబోయే రోజుల్లో జనాభా ఇంకా పెరుగుతుంది
- 2011 లెక్కల ప్రకారమే ఇప్పటికి తాగునీటి కేటాయింపులు
- భవిషత్తు లో శివన్న గూడెం రిజర్వాయర్ నుండి చౌటుప్పల్ పట్టణానికి తాగునీరు అందించేలా డిపిఆర్ సిద్ధం చేస్తున్నాం
- పెరుగుతున్న జీవన ప్రమాణాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పన జరగాలి
- రాబోయే 30 సంవత్సరాలకు సరిపడా శాశ్వత పరిష్కారం చూపేలా ప్రణాళికలు రూపొందించాలి
- చౌటుప్పల్ మున్సిపాలిటి పై జరిగిన సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**చౌటుప్పల్, జూన్ 28(క్రైమ్ మిర్రర్):**

చౌటుప్పల్ పట్టణంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పన జరగాలని అన్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి . మునుగోడు లోనికి క్యాంపు కార్యాలయంలో చౌటుప్పల్ మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకోవడానికి అవసరమయ్యే మాస్టర్ ప్లాన్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు హైదరాబాద్ కు చెందిన సీనియర్ మాస్టర్ ప్లాన్ కన్సల్టెంట్ సుభాని గారు.. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించిన స్టేటస్ను అధికారులను అడిగి తెలుసుకున్నారు ఎమ్మెల్యే. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం, వాన నీటి కాలువలు, మురుగు నీరు శుద్ధి చేసే ప్లాంట్లు, పార్కుల అభివృద్ధి, ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్, నూతన మున్సిపల్ పరిపాలన భవనము, షాపింగ్ కాంప్లెక్స్ లో నిర్మాణాల అభివృద్ధి తో పాటు సమగ్ర అభివృద్ధి పై ఫోకస్ పెట్టారు... వర్షాకాలంలో లక్కారం చెరువు నుండి వచ్చే వర్షపు వరద నీటి మళ్లింపు ఎటువైపు చేపట్టాలనే అంశంపై స్థానిక నాయకులు పలు సూచనలు చేశారు... 2011 జనాభా లెక్కల

మిగతా 7లో



9లో

# దొండపాడులో జల్సా లకు అలవాటు పడిన గంజాయి ముఠా పట్టివేత

- దొండపాడులో పోలీసులకు చిక్కిన స్నేహితులు
- 2.784 కిలోల గంజాయి పట్టివేత
- నలుగురిపై కేసు నమోదు పరారీలో మరొకరు

# భూ భారతి చట్టంలో ప్రతి సమస్యకు పరిష్కారం

**- రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం లక్ష కోట్ల పైనే ఖర్చు**

**సాగు న్యాయ యాత్రలో వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి**

రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం 18 నెలల కాలంలో లక్ష కోట్లు పైగా ఖర్చు చేసిందని రైతులు ఆత్మహత్యలు చేసుకోకుండా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ ఎం కోదండ రెడ్డి పేర్కొన్నారు. లిప్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన సాగుకు

మిగతా 9లో





# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

**యాతాకుల రాజన్న మాదిగ**

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్) :** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై 30 సంవత్సరాల అలుపెరుగని పోరాటం చేసి సుప్రీంకోర్టు ద్వారా వర్గీకరణ సాధించుకొని ఈ రాష్ట్రంలో అమలుపరచుకునేంతవరకు నిరంతరం పోరాటం నడిపిన ఏకైక నాయకుడు మహాజన మార్గదర్శి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అని ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు యాతాకుల రాజన్న మాదిగ అన్నారు. కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయాలని కోరారు. శనివారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జండా దిమ్మెలను ఏర్పాటు శంకుస్థాపన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై 30 సంవత్సరాల అలుపెరుగని పోరాటం చేసి సుప్రీంకోర్టు ద్వారా వర్గీకరణ సాధించుకొని ఈ రాష్ట్రంలో అమలుపరచుకు నేంతవరకు నిరంతరం పోరాటం నడిపిన ఏకైక నాయకుడు మహాజన మార్గదర్శి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అని కొనియాడారు. ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం కోసం ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జండా దిమ్మెలను ఏర్పాటుచేసి పండగల నిర్వహించాలని అన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో నూతన జండా దిమ్మెలు నిర్మించి జులై 7న 31వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సీనియర్ నాయకులు పాల్వాయి బాలయ్య మాదిగ కళానేత గంట బిక్షపతి పరశురాములు గంగాదారి లక్ష్మి కాంత్ మిర్యాల చిరంజీవి పాల్వాయి మహేష్ ఇరుగు ముత్తయ్య గంగదారి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఒలింపియాడ్ లో సత్తా చాటిన విద్యార్థులకు ఘన సత్కారం

**నూతనకల్(క్రైమ్ మిర్రర్):** సెమ్స్ ఒలంపియాడ్ హైదరాబాద్ వారిచే నిర్వహించిన ఒలంపియాడ్ పరీక్షలలో రాష్ట్ర స్థాయి ప్రథమ,తృతీయ,చతుర్ధ ర్యాంకులు సాధించిన నాగార్జున ఉన్నత పాఠశాల నూతనకల్ విద్యార్థులకు శనివారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సెమ్స్ కన్వీనర్ ఆరుకాల రామచంద్రా రెడ్డి చేతుల మీదుగా అవార్డులను ప్రధానం చేసి మెమెంటోలను,నగదు బహుమతిని అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో గల విద్యార్థులు ప్రతిభను చూపి రాష్ట్రస్థాయిలో రాణించడం పట్ల హర్షం వ్యక్తం చేసారు.విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికి సహకరించిన పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను సత్కరించారు. సైన్స్ విభాగంలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సంకినేని ప్రణీత్ రావు,స్టేట్ థర్డ్ ర్యాంక్ నోముల శ్రీనీత,మ్యాథ్స్ విభాగంలో వేల్పుల చరణ్ స్టేట్ థర్డ్ ర్యాంక్,జక్కుల గంగోత్రి,బోయిని సంజనలు స్టేట్ ఫోర్త్ ర్యాంకులు సాధించగా, ఆంగ్ల విభాగంలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ పులిగిళ్ళ భార్గవ్, స్టేట్ థర్డ్ ర్యాంక్ పిల్లలమర్రి హారిక లు అవార్డులు పొందారు.అవార్డులు పొందిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఢిల్లీలో ఖమ్మం జిల్లా వాసి డాక్టర్ గండు హరి కిషోర్ కు అరుదైన పురస్కారాలు

**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ):** ఖమ్మం జిల్లాకు చెందిన యువకుడికి దేశ రాజధాని హస్తిన లో రెండు అరుదైన పురస్కారాలు వరించాయి.ఒకవైపు సంస్కృత భాషలో శివపురాణం అనే పుస్తకాన్ని రచించిన తొలి యువకుడిగా మరోవైపు ఆస్ట్రాలజీ న్యూమరాలజీ ఫేస్ రీడింగ్ తనదైన విభాగాలలో అందేవేసిన చేయి వలె సుప్రసిద్ధ యువ ఆస్ట్రాలజిస్ట్ గా తెలంగాణ బిడ్డ ఖమ్మం జిల్లా వాసి అనేక అంతర్జాతీయ జాతీయ అవార్డులు పొందారు. తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా కేంద్రానికి చెందిన డాక్టర్ గండు హరి కిషోర్ 2011లో నేషనల్ సాంస్కృట్ యూనివర్సిటీ తిరుపతిలో సంస్కృత పురాణ ఇతిహాస విభాగం శివపురాణం ధార్మికతత్వాలు అనే అంశంలో భారతదేశంలోనే పిహెచ్ డి పట్టా పొందిన తొలి యువకుడుగా తెలంగాణ బిడ్డ డాక్టర్ గండు హరికిషోర్ ఖ్యాతి గడించారు.సంస్కృత భాషలో శివపురాణం అనే పుస్తకాన్ని రచించి రచయిత ఆస్ట్రాలజిస్ట్ న్యూమరాలజిస్ట్ ఫామిస్ట్ ఫేస్ రీడర్ విభాగాలలో నిష్ణాతులుగా అనేక జాతీయ అంతర్జాతీయ అవార్డులు పొందిన డాక్టర్ గండు హరి కిషోర్ కు దేశ రాజధాని ఢిల్లీలోని షాహ్ ఆడిటోరియంలో శనివారం ప్రపంచ సాంస్కృతిక అండ్ పర్యావరణ పరిరక్షణ కమిషన్ అంతర్జాతీయ సంస్థ ఆధ్వర్యంలో భారతీయ పద్మభూషణ్ సాహిత్య సేవా రత్న సమ్మాన్ అవార్డును రిటైర్డ్ లెఫ్ట్ నెంట్ కల్నల్ త్యాగి బాలీవుడ్ యాక్టర్ విందు ధారా సింగ్ రష్మి సింగ్ ఐఎఎస్ చేతుల మీదుగా ఈ అవార్డులను అందుకున్నారు.ఈ సందర్భంగా అవార్డుల గ్రహీత గండు డాక్టర్ గండు హరి కిషోర్ మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో అంతర్జాతీయ సంస్థ 2 అవార్డులను తనకు వరించడం మాటల్లో చెప్పలేనిదని నా సేవలు పట్ల ఈ అవార్డులు మరింత బాధ్యతను పెంచాయని అన్నారు. తనను వెన్నుగట్టి ప్రోత్సహిస్తున్న వారికి శ్రేయోభిలాషులకు జర్నలిస్టులకు మిత్రులకు తన గురువులకు రాజకీయ విశ్లేషకులకు ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ ఇతర ఉన్నతాధికారులకు ఈ అవార్డును అందజేసిన ముఖ్య అతిథులకు సంస్థ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.. ప్రపంచ దేశాల నుంచి వివిధ విభాగాలలో నిష్ణాతులైన వారికి అందజేసే పురస్కారాలు మన ఖమ్మం జిల్లా వాసి డాక్టర్ గండు హరికిశోర్ కు వరి%శీ%చడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఖమ్మం జిల్లాకు చెందిన యువకుడికి దేశ రాజధాని హస్తిన లో రెండు అరుదైన పురస్కారాలు వరించాయి.ఒకవైపు సంస్కృత భాషలో శివపురాణం అనే పుస్తకాన్ని రచించిన తొలి యువకుడిగా మరోవైపు ఆస్ట్రాలజీ న్యూమరాలజీ ఫేస్ రీడింగ్ తనదైన విభాగాలలో అందేవేసిన చేయి వలె సుప్రసిద్ధ యువ ఆస్ట్రాలజిస్ట్ గా తెలంగాణ బిడ్డ ఖమ్మం జిల్లా వాసి అనేక అంతర్జాతీయ



జాతీయ అవార్డులు పొందారు. తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా కేంద్రానికి చెందిన డాక్టర్ గండు హరి కిషోర్ 2011లో నేషనల్ సాంస్కృట్ యూనివర్సిటీ తిరుపతిలో సంస్కృత పురాణ ఇతిహాస విభాగం శివపురాణం ధార్మికతత్వాలు అనే అంశంలో భారతదేశంలోనే పిహెచ్ డి పట్టా పొందిన తొలి యువకుడుగా తెలంగాణ బిడ్డ డాక్టర్ గండు హరికిషోర్ ఖ్యాతి గడించారు.సంస్కృత భాషలో శివపురాణం అనే పుస్తకాన్ని రచించి రచయిత ఆస్ట్రాలజిస్ట్ న్యూమరాలజిస్ట్ ఫామిస్ట్ ఫేస్ రీడర్ విభాగాలలో నిష్ణాతులుగా అనేక జాతీయ అంతర్జాతీయ అవార్డులు పొందిన డాక్టర్ గండు హరి కిషోర్ కు దేశ రాజధాని ఢిల్లీలోని షాహ్ ఆడిటోరియంలో శనివారం ప్రపంచ సాంస్కృతిక అండ్ పర్యావరణ పరిరక్షణ కమిషన్ అంతర్జాతీయ సంస్థ ఆధ్వర్యంలో భారతీయ పద్మభూషణ్ సాహిత్య సేవా రత్న సమ్మాన్ అవార్డును రిటైర్డ్ లెఫ్ట్ నెంట్ కల్నల్ త్యాగి బాలీవుడ్ యాక్టర్ విందు ధారా సింగ్ రష్మి సింగ్ ఐఎఎస్ చేతుల మీదుగా ఈ అవార్డులను అందుకున్నారు.ఈ సందర్భంగా అవార్డుల గ్రహీత గండు డాక్టర్ గండు హరి కిషోర్ మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో అంతర్జాతీయ సంస్థ 2 అవార్డులను తనకు వరించడం మాటల్లో చెప్పలేనిదని నా సేవలు పట్ల ఈ అవార్డులు మరింత బాధ్యతను పెంచాయని అన్నారు. తనను వెన్నుగట్టి ప్రోత్సహిస్తున్న వారికి శ్రేయోభిలాషులకు జర్నలిస్టులకు మిత్రులకు తన గురువులకు రాజకీయ విశ్లేషకులకు ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ ఇతర ఉన్నతాధికారులకు ఈ అవార్డును అందజేసిన ముఖ్య అతిథులకు సంస్థ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు..ఒప్రపంచ దేశాల నుంచి వివిధ విభాగాలలో నిష్ణాతులైన వారికి అందజేసే పురస్కారాలు మన ఖమ్మం జిల్లా వాసి డాక్టర్ గండు హరికిశోర్ కు వరి%శీ%చడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించండి..

**- ఆర్టీసీ అధికారులకు నిర్దవెళ్లి గ్రామస్తులు వినతి.**

**కేశంపేట, (క్రైమ్ మిర్రర్):** గ్రామానికి బస్సు సౌకర్యం లేక ప్రయాణికులు పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని నిర్దవెళ్లి గ్రామానికి షాద్ నగర్ డిపో నుండి బస్సులు నడపకపోవడంతో శ్యామ్ రావు తండా నుంచి వచ్చే విద్యార్థులు లేమామిడి గ్రామానికి వచ్చి బస్సు ఎక్కడంతో విద్యార్థులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గ్రామస్తులు షాద్ నగర్ డిపో మేనేజర్ తో పాటు సిబికి సమస్యలను వివరించారు. గ్రామం నుండి షాద్ నగర్ కు కళాశాలలకు వెళ్లే విద్యార్థులు కూడా ప్రతిరోజు ఉదయం సాయంత్రం కాలినడకన వెళుతున్నట్లు తెలిపారు. బస్సులు లేకపోవడంతో అసలే వర్షాకాలం కావడంతో విద్యార్థులు ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటారన్నారు.పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆర్టీసీ సీఐ సుధాకర్ కు కలిసి శనివారం అందజేశారు. గ్రామానికి ఉదయం వేళలో 8-00 ని:లకు సాయంత్రం వేళ లో షాద్ నగర్ నుంచి 4-00గంలకు బస్సు సౌకర్యం కల్పిస్తే సమస్య తీరుతుంది అన్నారు. త్వరగా సమస్యను పరిష్కరించాలని లేని యెడల విద్యార్థులందరు షాద్ నగర్ బస్



డిపో ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.వినతి పత్రం అందజేసిన వారిలో మార్కెట్ డైరెక్టర్ భాస్కర్ గౌడ్,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి, గ్రామస్తులు అవ్వారి ఉమాపతి, నాగరాజు, ఎండి.ఆమేర్ , శ్రీశైలం, ఖాజాపాషా, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలో 100 పడకల ఆస్పత్రిని నిర్మిస్తే వేలాది మందికి ఉపయోగపడుతుంది

**హౌసింగ్ బోర్డ్ పైనే ఎందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు..?**

**బాలానగర్ పై ఎమ్మెల్యేకు సవతి తల్లి ప్రేమ ఎందుకు..?**

**ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నేత ఎం.యుగంధర్ రెడ్డి సూటి ప్రశ్న**



**కూకట్ పల్లి, జూన్ 28 (క్రైమ్ మిర్రర్) :** బాలానగర్ ప్రాంత పేద ప్రజల పట్ల కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చిన్న చూపు చూస్తూ ఏమాత్రం పట్టించుకోకుండా తాను నివసించే కూకట్ పల్లి ప్రాంతం వైపు అధికంగా శ్రద్ధ చూపిస్తున్నాడని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. శనివారం ఒక ప్రకటనలో పేర్కొంటూ కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలోని గత సంవత్సరం నుండి నిధులు వేచించి 100 పడకల ఆసుపత్రి నిర్మాణం కాకుండా, స్థలం స్వాధీనం చేసుకోవాలని ఎమ్మెల్యే చేసిన కృషి, బాలానగర్ లో 100 పడకల ఆసుపత్రి కట్టిస్తా అని చెప్పిన మాటపై ఎందుకు అంతగా శ్రద్ధ చూపించలేదని అన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల సందర్భంగా బాలానగర్ లోని 47 ఎకరాల ప్రభుత్వ లీజు భూముల్లో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి కట్టిస్తానని అనేక ఎన్నికల బహిరంగ సభల్లో చెప్పడం జరిగిందని గుర్తు చేశారు. బాలానగర్ ప్రాంతంలో నిర్మించ తలపెట్టిన ఆసుపత్రిపై ప్రత్యేకమైన కృషి ఎందుకు చేయలేదని, సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని అసహనం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నాడు. తాను చెప్పేది అబద్ధం అయితే, బాలానగర్ లోని 47 ఎకరాల ప్రభుత్వ లీజు భూముల్లో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మిస్తా అని అనలేదని ఎమ్మెల్యే తన సొంత నిధులతో నిర్మించిన సీతారాముల వారి దేవాలయంపై ఒట్టు వేసి చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా కూకట్ పల్లి నియోజకవర్గం ప్రజలు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆడుతున్న డ్రామాలను దయచేసి గమనించాలని కోరారు. బాలానగర్ లో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించినట్లయితే స్థానిక పారిశ్రామిక ప్రాంతంలో పనిచేసే వేలాది మంది కార్మిక కుటుంబాలు వైద్యంకు నోచుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. బాలానగర్ ప్రాంత పేద ప్రజలకు వైద్యం అక్కర లేదని కూకట్ పల్లి లో ప్రభుత్వ ఆసుపత్రిని కట్టించడం ఎంత విడ్డూరంగా ఉందో బాలానగర్ ప్రాంత ప్రజలు దయచేసి గమనించాలని కోరుతూ పిలుపునిచ్చారు. కూకట్ పల్లి కి అంత శ్రద్ధ వహించినప్పుడు, బాలానగర్ కు ఎందుకు అంత శ్రద్ధ తీసుకోలేదు, అంటే ఎమ్మెల్యేకు బాలానగర్ ప్రాంత ప్రజలు కూడా ఓట్లు వేసి గెలిపించలేదా.



## శ్రీ శ్రీనివాస పిల్లల ఆసుపత్రి లో ఉచిత వైద్య శిబిరం

**భువనగిరి క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** భువనగిరి పట్టణంలోని న్యూ కుమ్మరి వాడ డాక్టర్ పద్మజ ఆసుపత్రి ఎదురుగా గల శ్రీ శ్రీనివాస పిల్లల జనరల్ ఆసుపత్రిలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన్నట్లు ఆసుపత్రి నిర్వాహకులు తాడూరి నరోత్తం తెలిపారు. ఈ శిబిరంలో డాక్టర్ జి అఖిల డాక్టర్ ప్రశాంత్ పోకలలు సుమారు 200 మందికి బిపి షుగర్ గుండె థైరాయిడ్ లకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ శిబిరంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు వడిచర్ల కృష్ణ యాదవ్ తాడూరి బిక్షపతి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## మన తెలంగాణ జర్నలిస్టు సురేష్ ను పరామర్శించిన సురవరం ప్రతాపరెడ్డి ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు..

**వనపర్తి క్రైం మిర్రర్ ప్రతినిధి:** వనపర్తి పట్టణ మన తెలంగాణ జర్నలిస్టు సురేష్ తల్లి భాగ్యమ్మ శుక్రవారం మృతి చెందింది. శనివారం సురవరం ప్రతాపరెడ్డి ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు పానగల్ మండలం షాగాపురం గ్రామంలో మృతురాలు భాగ్యమ్మ మృతదేహం పై పుష్పగుచ్చం ఉంచి ఘనంగా నివాళు లర్పించారు.సురేష్ ను పరామర్శించి ధైర్యం చెప్పారు సాక్షి బోలెమోని రమేష్.సూర్య బి. కొండన్న యాదవ్. ఈనాడు ఎండి నయీం.స్వేచ్ఛ యాది రెడ్డి . సాక్షి టీవీ భాను.తెలుగు ప్రభ ఎండి ఖలీల్. ఉన్నారు.

## సిపిఐ మండల పార్టీ కార్యదర్శిగా దుబ్బాక భాస్కర్ ఏకగ్రీవంగా ఎన్నిక.



**సంస్థాన్ నారాయణపురం, జూన్ 28(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం సిపిఐ పార్టీ మండల కార్యదర్శిగా దుబ్బాక భాస్కర్ ఎన్నికయ్యారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన సిపిఐ పార్టీ 15 మండల మహాసభలో ఆయనను తిరిగి రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో 35 మంది కౌన్సిల్ మెంబర్లు, 9 మంది కార్యవర్గ సభ్యులు, మరో ఇద్దరిని ప్రత్యేక ఆహ్వానితులుగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల కార్యదర్శి మాట్లాడుతూ... సిపిఐ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా రానున్న స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో పోటీ చేసి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానని ప్రకటించారు. మండలంలో ప్రధాన సమస్య అయిన సాగునీటి కోసం రాచకొండలో రిజర్వాయర్ ఏర్పాటు చేయాలనీ పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. తన ఎన్నికలకు సహకరించిన సిపిఐ పార్టీ నాయకత్వానికి పార్టీ శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## యువత వ్యాపార రంగం వైపు పయనించాలి

- **మాదిగల ఆర్థిక సాధికారత కొరకే మిక్కీ ఏర్పాటు**
- **మిక్కీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడుమా ఉమాపతి**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** యువత ప్రభుత్వాలపై ఆధారపడకుండా స్వయం ఉపాధి రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని మాదిగ ఇండస్ట్రియల్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ (మిక్కీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడుమ ఉమాపతి పేర్కొన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలో మిక్కీ జిల్లా అధ్యక్షులు దుబ్బ నాగేష్ తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ మాదిగలు సామాజిక ఆర్థిక రాజకీయ రంగాల్లో రాణించాలని ఆయన సూచించారు . మాదిగల ఆర్థిక సాధికారత కొరకే మిక్కీ ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. మాదిగ యువత పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు మిక్కి తోడ్పాటును అందిస్తుందని సూచించారు. ప్రభుత్వాలు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఆయన పేర్కొన్నారు. యువత నైపుణ్యాలను పెంచుకునేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మీక్కి జిల్లా కోశాధికారి బొల్లె రాజన్న మాదిగ జర్నలిస్టు పురం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కలపల్లి రాజేందర్, 24 న్యూస్ క్రైమ్ కౌంటర్ రాష్ట్ర ప్రతినిధి శేఖర్, ప్రసాద్ పాత్రికేయులు బాలు, తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని సన్మానించిన తెలంగాణ మైన్స్ ,ఇసుక లారీ యజమానుల సంఘం రాష్ట్ర కమిటీ



**హైదరాబాద్, జూన్ 28(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించినతెలంగాణ మైన్స్ ఇసుక లారీ యజమానుల సంఘం రాష్ట్ర కమిటీ రాష్ట్రంలో ఇసుక మైనింగ్ విషయంలో నూతన పాలసీ విధానంపై వివరించడం జరిగినది అన్నారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వినియోగదారులకు అందుబాటు ధరలకు ఇసుక సరఫరా ఉంటుందని , అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్లకు ఉచితంగా ఇసుక అందుబాటులోకి ఉంటుందని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వము సంక్షేమ పథకాల విషయంలో రాజీ పడబోదని అర్హులైన పేద వర్గాల ప్రజలకు అన్ని రకాలుగా ఆదుకునేందుకు సిద్ధంగా ఉందని బడుగు బలహీన వర్గాల ఆర్థిక అభివృద్ధి తమ ధ్యేయమని తెలియజేశారు, రాబోయే కాలంలో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపియడమే మంత్రిగా నా బాధ్యతలని తెలియజేయడం జరిగినది, ఈకార్యక్రమంలో తెలంగాణ మైన్స్,ఇసుకలారి యజమానుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు,దామోదర్ గౌడ్, గౌరవ సలహాదారు వెన్నపూజ పరశురాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పందుల యాదగిరి గౌడ్, బాతుక శేఖర్ యాదవ్, సూర్వి చంద్రం గౌడ్, గోధుమ గడ్డ బాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకన్న,మల్లేష్, వివిధ సంఘాల నాయకులు పాల్గొనడం జరిగినది.



# పీర్లసావిడి దర్గాపై కూలిన చెట్టు..

▭ వారం రోజులైనా పట్టించుకోని ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు

**వంగూరు, జూన్ 28(క్రైమ్ మిర్రర్):** నాగర్ కర్నూలు జిల్లా వంగూరు మండలం కోనేటి పురం గ్రామం నడిబొడ్డులో ఉన్న 150 సంవత్సరాల వయసున్న మహావృక్షం ఈదురుగాలులకు ప్రక్కన ఉన్న మైబు స్వామి దర్గా పీర్ల చావడి పై పడింది. దర్గాపై పడి వారం రోజులు అయితుంది పట్టించుకోని ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకుడు. ఆ చెట్టుకు 150 సంవత్సరాలు వయస్సు ఉంది అని తరాల క్రింది నాటిదని వృద్ధులు చెబుతున్నారు. వేసవికాలం వస్తే ఆ చెట్టు ఎంతోమంది గ్రామ ప్రజలకు నీడనిస్తుండేది. గ్రామ నడిబొడ్డులో జువ్వి మర్రి చెట్టు ఉండడం వల్ల గ్రామానికి ఎంతో ఆనందాన్ని ఇచ్చేది. ఏ పార్టీ నాయకుడు వచ్చిన ఏ అధికారి వచ్చిన ఆ చెట్టు కిందనే మీటింగ్ పెడతారు. పండుగలు వస్తేకోలాటాలు ఆడపడుచుల బతుకమ్మలు ఆంజనేయ స్వామి భజనలు ఆ చెట్టు ముందే ఆడుకుంటారు. ఈదురుగాలులకు కూలిపడ్డ జువ్వి చెట్టు ను చూసి గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## రోడ్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన గుజ్జ గ్రామ యువకులు

**సంస్థాన్ నారాయణపురం, జూన్ 28(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల గుజ్జ గ్రామ యువకులు గ్రామ సమస్యలపై మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మునుగోడు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కలవడం జరిగింది. గుజ్జ నుండి చల్మెడ రోడ్డు, గుజ్జ నుండి ఏపూరి రోడ్డు, గుజ్జ నుండి కోతులారం రోడ్డు, గుజ్జ నుండి లింగ వారి గూడెం రోడ్డు, రోడ్ల నిర్మాణం గురించి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగాఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సాను కూలంగా స్పందించి కచ్చితంగా సాంక్షన్ చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎలిజాల శ్రీను,చిన్నం ప్రశాంత్ కుమార్, బొద్దుల సాంబశివరావు, చిన్నం రాజీవ్, ఏనుగుల బాబు, పోలోజు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# జులై 09 న జరిగే దేశ వ్యాప్త సమ్మె వాల్ పోస్టర్ విడుదల

**కార్మికులను బానిస లుగా చేసే 4 లేబర్ కోడ్ లను రద్దు చెయ్యాలి**

**సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్**

**బాలానగర్, జూన్ 28 (క్రైమ్ మిర్రర్) :** బాలానగర్ పారిశ్రామిక ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వం కార్మికులను మోసం చేస్తూ కట్టు బానిసలు చేసే 4 లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చెయ్యాలని జులై 09 న జరిగే దేశ వ్యాప్త సమ్మె ను జయప్రదం చెయ్యాలని పారిశ్రామిక కార్మికులు %ఁ% జిహెచ్ఎంసి కార్మికుల ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ లు విడుదల చేశారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని మాట్లాడుతూ దేశంలోని సంఘటిత రంగమైన కార్మికులు, అసంఘటిత రంగమైన కార్మికులు స్కీం వర్కర్లు వ్యవసాయ కార్మికులు, రైతు కూలీలు సమస్త కార్మిక వర్గం ఐక్యం కావలసిన సమయం జులై 9న జరగబోయే దేశవ్యాప్త సమ్మె అని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం నిస్సిగ్గుగా బడా కార్పొరేట్ లకు దేశాన్ని తాకట్టు పెట్టాలనే ఉద్దేశంతో చట్టాలలో మార్పులు తెస్తూ బడా కార్పొరేట్లకి అనుకూలమైన విధంగా చట్టాలను మార్చుతూ దేశ కార్మిక వర్గాన్ని బానిసలుగా చేయడమే కేంద్ర ప్రభుత్వ వైఖరి లా కనిపిస్తుంది. 44 చట్టాలుగా ఉన్న కార్మిక చట్టాలను 29 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ తెచ్చుతూ బడా కార్పొరేట్ యాజమాన్యాలకు మేలు చేసే విధంగా చట్టాలను తీసుకురావడం దుర్మార్గమని కార్మికులు ఐక్యంగా పోరాటం చేయాలని కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. శ్రమ దోపిడి గురవుతున్నాను, శ్రమకుదగ్గ వేతనం కావాలని అడిగే అవకాశం లేకుండా చట్టంలో మార్పు తెస్తున్నారు. కార్మికులందరూ ఐక్యంగా యూనియన్ పెట్టుకొని కార్మికుల సమస్యలను పరిష్కరించుకోవాలని అనుకుందామంటే యూనియన్ పెట్టుకోకుండా చట్టాలను తెస్తున్నారు. యజమానికి కార్మికుడ్ని తనకు వచ్చినప్పుడు ఉద్యోగం నుంచి తొలగించే అవకాశం చేస్తూ చట్టం చేస్తున్నారు. ఇలాంటి లేబర్ కోడ్లు యాజమాన్యాలను బతికించడమే తప్ప కార్మికుల నట్టేట ముంచేయడమే ఈ దేశ వ్యాప్త సమ్మెతో బిజెపి కేంద్ర ప్రభుత్వం అహంకారాన్ని తిప్పికొడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, లక్ష్మణరావు, మోహన్, నాగరాజు, మూర్తి, లక్ష్మి, అనంతమ్మ తదితరులు పాల్గొన్నారు.




## సంస్కృతి ఆధ్వర్యంలో అంగన్వాడీ పిల్లలకు కుర్చీల పంపిణీ

▭ ప్రభుత్వ పాఠశాలలలో చదువుకునే విద్యార్థులకు చేయూత నియమం అభినందనీయం

▭ కార్పొరేటర్లు కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణ



**కుత్బుల్లాపూర్, జూన్ 28 (క్రైమ్ మిర్రర్) :** ప్రభుత్వ పాఠశాలలలో చదువుకునే విద్యార్థులకు చేయూత నియడం అభినంద నీయమని కార్పొరేటర్లు కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, గాజులరామారం సర్కిల్, జగద్గిరిగుట్ట రాజీవ్ గృహ కల్ప కూన మహాలక్ష్మి నగర్ లోని సంస్కృతి పాఠశాల ఆధ్వర్యంలో అంగన్వాడి విద్యార్థులకు కుర్చీలను అందజేశారు. పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్లు కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణలు ముఖ్యయ అతిథులుగా హాజరై పిల్లలకు కుర్చీలను అందజేశారు. స్థానికంగా ఉన్న ఆరు అంగన్వాడీ సెంటర్ లలో ఉన్న పిల్లలకు వీటిని పంపిణీ చేశారు. అనంతరం కార్పొరేటర్ లు జగన్, సత్యనారాయణ లు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల ఆధ్వర్యంలో అంగన్వాడీలో చదువుతున్న విద్యార్థులకు కుర్చీలను అందజేయడం అభినందనీయమన్నారు. అందరూ ఇదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు చేయూతగా ఉండాలని ఆకాంక్షించారు. జగద్గిరిగుట్ట సెక్టార్ అంగన్వాడి సూపర్వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ అంగన్ వాడి లకు ఆసరా నిలవడటం సంతోషమన్నారు. పాఠశాల యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గడ్డమీది బాలరాజు, స్థానిక నాయకులు మహంకాళి, ఎర్ర లక్ష్మయ్య, ఆంజనేయులు, ప్రభాకర్, శ్రీనివాస్, గిరి, అంగన్వాడి టీచర్లు రాధిక, జరీనా, అరుణ, విజయలక్ష్మి, తులసి పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే నివాసం నుండి కొండాపూర్ ప్లై ఓవర్ ప్రారంభోత్సవానికి బయలుదేరిన పురేందర్ రెడ్డి బృందం

**కూకట్ పల్లి, జూన్ 28 (క్రైమ్ మిర్రర్) :** పీఏసీ చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సమక్షంలో వారి నివాసం నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్న కొండాపూర్ ప్లైఓవర్ ఓపెనింగ్ కార్యక్రమానికి భారీ ఎత్తున ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనపల్లి పురంధర్ రెడ్డి, సంజీవరెడ్డి, ఆధ్వర్యంలో కార్యకర్తలు అధిక సంఖ్యలో బయలుదేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ గౌడ్, హరినాథ్, రామ్ చందర్, ఇబ్రహీం, లింగం, చందు, జి ప్రసాద్, శ్రీధర్, పవన్, నరసింహారావు, రమేష్, అశోక్, మహిళ నాయకురాలు సరూప తదితరులు బయలుదేరారు.

# నేడు విద్యుత్ కు అంతరాయము

**క్రైమ్ మిర్రర్:కొందుర్గు:** కొందుర్గు మండల పరిధిలోని చిన్న ఎల్కి చెర్ల మరియు ఉత్తరాసి పల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు అనగా రేగడి చిలకమర్రి, ముట్పూర్, టేకులపల్లి, భైరంపల్లి, చిన్న ఎలికిచెర్ల , ఉత్తరాస్ పల్లి, మహాదేవ్ పూర్, పులుసు మామిడి,పర్వతాపూర్ శ్రీరంగాపూర్ తంగేడుపల్లి అయోధ్యపూర్ తండా ఇతర తండాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని గమనించగలరు (ట్రీ కటింగ్ )చెట్లు నరికివేత కారణంగా విద్యుత్ అంతరాయము ఏర్పడును 29.6.025 ఆదివారము ఉదయం 9.30.నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ నిలిపి వెయడం జరుగుతుంది కావున వినియోగ దారులు సహకరించాల్సిందిగా కోరుతున్నామని కొందుర్గు ఏ ఈ రవికుమార్ తెలిపారు.

# పీజేఆర్ పేరును ఫ్లై ఓవర్ కు పెట్టడం అభినందనీయం

**ఈ ప్రాంత అభివృద్ధికి పీజేఆర్ ఎనలేని కృషి చేశారు**

**నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు**

**కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి**



**కూకట్ పల్లి, జూన్ 28 (క్రైమ్ మిర్రర్) :** హైదరాబాద్ అభివృద్ధికి కృషి చేస్తూనే పేదల నాయకునిగా పేరు అందిన సీఎల్పీ మాజీ నేత పి జనార్దన్ రెడ్డి పేరును కొండాపూర్ గచ్చిబౌలి ఫ్లైఓవర్ కు నామకరణం చేయడం అభినందనీయమని కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. పీజేఆర్ పేరున ఫ్లైఓవర్ ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల నాయకునిగా ఒకప్పటి ఖైరతాబాద్ నియోజకవర్గంకు ప్రాతినిధ్యం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సమస్యలపై గళం విప్పిన నేత పీజేఆర్ అని కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ అన్నారు. నా రాజకీయ గురువు, ఒకప్పటి ఖైరతాబాద్ నియోజకవర్గంకు ప్రాతినిధ్యం వహించి రాష్ట్ర నేతగా నేతగా పిజెఆర్ ఎదిగారని కొనియాడారు. ఆయన సేవలకు గుర్తింపుగా గచ్చిబౌలిలోని ఓ ఆర్ ఆర్ ఫ్లైవర్‌కు "పీ.జె.ఆర్ ఫ్లైవర్"గా నామకరణం చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి, కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి రాష్ట్ర ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇలాగే మున్ముందు మరిన్ని గుర్తింపులు అందించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాం అని స్పష్టం చేశారు. పీ.జె.ఆర్ మన మధ్య లేకపోయినా, ఆయన త్యాగాలు, సేవలు ప్రజల హృదయాల్లో శాశ్వతంగా వెలుగుతూనే ఉంటాయని కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు.

## గ్రామ ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం మానుకోవాలి : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మామిడిపల్లి గ్రామ సరిహద్దుల్లో ఎన్నో సంవత్సరాలుగా రైతులు వ్యవసాయం చేసుకుంటూ, కొందరు తమ భక్తిశ్రద్ధలతో ఆలయాలు నిర్మించుకున్న గ్రామస్తులకు తాజాగా హౌసింగ్ బోర్డు అధికారులు ఈ ప్రాంతాల్లో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ, ఆలయాలకు వెళ్లే మార్గాలను అడ్డుకోవడంపై గ్రామస్తుల ఆహ్వానం మేరకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మామిడిపల్లి ప్రాంతాన్ని పరిశీలించారు. సందర్శించి, స్థానికుల సమస్యలను స్వయంగా వినిపించారు. అనంతరం హౌసింగ్ బోర్డు అధికారులతో ఇది ఏళ్ల తరబడి సాగుచేసే భూములు, ఇక్కడ ప్రజలు స్వంతంగా ఆలయాలు నిర్మించుకున్నారు. కనీసం ఆలయాలకు వెళ్లే దారులు నిర్బంధించడం ఎంతవరకు సమంజసమో ప్రభుత్వమే తేల్చాలి అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ అలాగే, తక్షణమే ఆలయాలకు రహదారి అందుబాటులోకి తీసుకురావాలని, గ్రామస్తులను ఇబ్బందులకు గురిచేయకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంలో స్థానిక మాజీ కార్పొరేటర్లు సుక్క శివకుమార్, యాతం పవన్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వేసవికాలంలో చెరువులలో, కుంటలలో ఈత రాక పడి మృతి చెందడం ప్రతి ఏటా షరా మామూలు

- **ముఖ్యమంత్రి స్పందించి వెంటనే పాఠ్యపుస్తకాలలో ఈత గురించి వివరించాలి**
- **ప్రకృతి ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్**



**కుత్బుల్లాపూర్, జూన్ 28 (క్రైమ్ మిర్రర్):** వేసవికాలం వచ్చిందంటే చాలు ఎంతోమంది విద్యార్థులు చెరువులలో, కుంటల్లో పడి ఈత రాక మృతి చెందుతున్నారని ప్రకృతి ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్ ఓ ప్రకటనలో తన ఆవేదనను వ్యక్తం చేశారు. వెంటనే విద్యాశాఖ మంత్రి స్పందించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి ఈత గురించి పాఠ్యపుస్తకాలలో వచ్చే విధంగా ప్రయత్నం చేయాలని అన్నారు. వేసవికాలం వచ్చిందంటే చాలు చెరువులు, కుంటలు, నదులలో దిగి పిల్లలు యువకులు ప్రాణాలు కోల్పోతున్నారు. పిల్లలు నిండు ప్రాణాలను అరికట్టాలంటే విద్యార్థి దశనుండే ఈతను ఒక పాఠ్యాంశంగా చేర్పించి బోధన చేయాలి. ఈత నేర్చుకుంటే ప్రమాదం జరిగినప్పుడు కాళ్లు చేతులు ఆడిస్తూ ప్రమాదం నుండి బయటపడవచ్చు అని అన్నారు. ఈతపై అవగాహన లేని పిల్లలు భయంతో నీరు త్రాగి మునిగిపోయి ప్రమాదాలకు గురవుతున్నారని, ఆ సమయంలో పైన ఉన్నవారు తాడు కర్ర చున్నీ ధోతి ఇలాంటి సాధనాలను అందిస్తే వారిని కాపాడుకోవచ్చని అనే విధంగా విద్యార్థులకు బోధిస్తే పెద్దల సహాయంతో ఈత నేర్చుకున్నచో పరీక్షలను అదనంగా రెండు మార్కులు ఇస్తామని, ప్రభుత్వం ఉద్యోగాల కొరకు ప్రయత్నిస్తే వారికి ఈత రావాలి అని ప్రభుత్వం ప్రోత్సహిస్తే భావి పౌరుల ప్రాణాలను రక్షించిన వారవుతారని అన్నారు. గత 20 సంవత్సరాలుగా సామాజిక అవగాహనతో పోరాడుతున్న గత ముఖ్యమంత్రి వైయస్సార్, కేసీఆర్, అధికారులకు, 30 మంది జిల్లా కలెక్టర్లకు, ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు వినతి పత్రాలు అందించిన ఫలితం మాత్రం శూన్యం అని అన్నారు. ఈతకు వెళ్లిన పిల్లల మరణంతో కన్న తల్లిదండ్రులు కడుపుకోత మిగిలిస్తున్నారు. కావున ఇకనైనా ఈ సమస్యలు ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ప్రకృతి ప్రేమికుడు కోలా శంకర్ ముదిరాజ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలి : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్‌లో ఉన్న మల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు, వసతుల గురించి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలుపై పూర్తి సమాచారం తీసుకున్నారు. విద్యార్థులు త్రాగునీటి లభ్యత వంటి సమస్యలను వ్యక్తపరచగా మౌలిక సదుపాయాల లేని పరిస్థితి ఆవేదనకు గురిచేస్తోంది అన్నారు. పిల్లల ప్రకారంగా ఇస్తున్నటువంటి భోజనం మరియు ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు కావలసిన సదుపాయాల గురించి తక్షణమే వారికి ఏర్పాటు చేయాలని చెప్పి స్థానిక నాయకులకి అప్పజెప్పి త్వరితగతులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యా వ్యవస్థను గాలికి వదిలేసిన రేవంత్ రెడ్డి సర్కార్ బాధ్యతగా పాఠశాలలకు తక్షణమే తాగునీరు, మరుగుదొడ్లు, భద్రత, విద్యా సామగ్రి వంటి మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కృష్ణయ్య, మల్లాపూర్ పాఠశాల హెడ్‌మాస్టర్, మాజీ కార్పొరేటర్ జనగే భారతమ్మ కొమురయ్య యాదవ్, మాజీ కౌన్సిలర్ దండు గణేష్ ముదిరాజ్, పోరెడ్డి వెంకటరెడ్డి, సిల్వేరి సాంబశివ, శ్రీనివాస్ యాదవ్, కుక్కల పురుషోత్తం, కాల్వ గణేష్ ముదిరాజ్, బొర్రా మాధవరెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎస్.కె. ఖలీల్ పాషా, సంధ నాగేష్, సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## బోనాల పండుగను పురస్కరించుకొని శాంతి కమిటీ సమావేశం




**బాలానగర్, జూన్ 28 (క్రైమ్ మిర్రర్) :** ఆషాఢ మాసంలో జరగనున్న బోనాల జాతరకు ఆలయ కమిటీలు ప్రత్యేక చొరవ తీసుకొని భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని తొట్టెల, ఫలహారం బండ్ల ఊరేగింపులలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పై బాలానగర్ పోలీసులు, ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులతో సీఐ నర్సింహా రాజు శాంతి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలానగర్ ఏసీపీ పి. నరేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టే బోనాల పండుగ సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీక అని అమ్మవారి స్ఫూర్తితో అందరూ శాంతియుతంగా బోనాల జాతరను జరుపుకోవాలని ఏసీపీ నరేష్ రెడ్డి పేర్కొన్నారు. ఆలయ కమిటీ సభ్యులకు నిర్వాహకులకు పలు కీలక సూచనలు చేశారు. ఇందులో భాగంగా స్థానికులు పోలీసులకు మద్దతుగా ఉంటూ రాబోయే బోనాల పండుగను శాంతియుత వాతావరణంలో జరిగే విధంగా చూడాలని, శాంతి భద్రతలను పరిరక్షించడానికి బాలానగర్ ఖ్యాతిని కాపాడేందుకు ఉత్సవ కమిటీ సభ్యుల, నిర్వాహకులు అవిశ్రాంత కృషిని కొనసాగించాలని కోరారు. నిర్వాహకులు ప్రతిఒక్కరు మీసేవ ద్వారా తగు అనుమతులు తీసుకోవాల్సిందిగా కోరారు. మాదక ద్రవ్యాలకు అడ్డుకట్ట, మహిళల భద్రత, ట్రాఫిక్ సమస్యలపై క్షేత్ర స్థాయిలో ఉండే నిర్వాహకులు తగిన సహకారం అందించాలన్నారు. బోనాల పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నమన్నారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వార్తలు, పుకార్లు వ్యాపించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సరితా ఏఎస్ఐ హనుమయ్య, ఇతర సిబ్బంది, ఆలయ కమిటీ సభ్యులు, బోనాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై సమరశీల పోరాటలు నిర్వహించాలి

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరుగురాల భూమేశ్వర్....**



**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** పెగడపల్లి మండల కేంద్రంలోని సిపిఐ 9వ మండల మహాసభ జరిగింది.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇరుగురాల భూమేశ్వర్. పెగడపల్లి మండల సిపిఐ నూతన కమిటీ ఎన్నిక... కార్యదర్శిగా శనిగార ప్రవీణ్.సహాయ కార్యదర్శిగా. రాచర్ల సురేష్,గుడ్ల శ్రీనివాస్ ను కోశాధికారిగా దీకొండ రవికుమార్ ను ఎన్నుకున్నారు.కార్యవర్గం,5 గురు. కౌన్సిల్ మెంబర్స్ 16 మంది ఎన్నికయ్యారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వ కార్యాలయాల ముందు సమరశీల పోరాటాలు ఉద్యమాలు చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా అర్హులైన పేదలకు ఇల్లు మంజూరు చేయాలని కోరారు. రాజు యువ వికాసం పథకంలో పారదర్శకతను పాటించాలని. గత ప్రభుత్వాల విధానాలని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పటిష్టంగా చొరవ తీసుకోవాలన్నారు. ఒక శతాబ్దం పూర్తి చేసుకున్న పార్టీ నాటి నుండి నేటి వరకు ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుంది అన్నారు. ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కార్పొరేట్ శక్తులకు దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుతున్న పార్టీ సిపిఐ పార్టీ అన్నారు. అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఇళ్ల స్థలాల కోసం భూ పోరాటాలు చేయాలన్నారు. సిపిఐ పార్టీ సుదీర్ఘ ప్రయాణంలో అనేక ఒడిదుడుకులు ఎత్తుపల్లాలను చూసిందని. సమస్యలు ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీ నిరంతరం ప్రజల కోసం పోరాడుతుంది అన్నారు. ఈ సుదీర్ఘ ప్రయాణంలో అనేక పోరాట త్యాగాల గుర్తులు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. రాచర్ల సురేష్, గుడ్ల శ్రీనివాస్, బొమ్మన శంకర్, బొమ్మన బాబు, దీకొండ రవికుమార్, శ్రీగిరి రాజకుమార్, ఆత్మకూరి రాజేశం, సిపల్లి బాబు, బత్తుల రామకృష్ణ, కోలాపురి హనుమంతు, మల్యాల అంజయ్య, మల్లారపు భూమయ్య, మల్యాల ఎర్రయ్య, నాగవత్ గంగానాయక్, లింగంపల్లి కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దూదేకుల కులస్తులకు నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత కల్పించాలి

**ఖమ్మం జిల్లా అధ్యక్షులు బడేసాహెబ్**



**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ):** అత్యంత వెనుకబడిన ముస్లిం వర్గంలోని దూదేకుల కులస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత కల్పించాలని నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పించాలని దూదేకుల ముస్లిం సంఘం జిల్లా అధ్యక్షుడు బడేసాహెబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నిన్న సంఘ కార్యాలయంలో జరిగిన ఖమ్మం జిల్లా దూదేకుల సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దూదేకుల కులస్తులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరీలో రాజీవ్ యువ వికాసం లోన్లలో తదితర సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత కల్పించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.దూదేకుల సంఘం ఖమ్మం నగర అధ్యక్షులు షేక్ లతీఫ్ కు ఖమ్మం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నామినేటెడ్ పదవి వచ్చిన సందర్భంగా వారిని సంఘ సభ్యులు శాలవలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ సలీం అధ్యక్షత వహించగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ పుల్లాసాహెబ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ మీరా గోపాలపురం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మహమ్మద్ అబ్దుల్ కలాం రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ అన్వర్ పాషా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మీరా సాహెబ్ కైకొండాయిగూడెం జిల్లా యూత్ అధ్యక్షులు షేక్ నాగ సైదులు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ సిద్ధిక్ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ షేక్ సైదులు జిల్లా నాయకులు షేక్ అన్వర్ పాషా రియల్ ఎస్టేట్ జిల్లా కోశాధికారి షేక్ జానీ టీచర్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ మస్తాన్ వలి నాయకులు షేక్ బాదుల్లా షేక్ పీరా హుస్సేన్ షేక్ సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా బెల్లంకొండ

**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) :** తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామానికి చెందిన బెల్లంకొండ నాగేశ్వరావుని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సామ అంజిరెడ్డి నియమించారు. ఈ సందర్భంగా బెల్లంకొండ నాగేశ్వరావు మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రం కోసం 1969 లో రవీంద్రనాథ్ దీక్ష చేసింది ఖమ్మం జిల్లా నుంచే మలిదశ ఉద్యమం ఖమ్మం నుండి ప్రారంభమైందని అన్నారు. నాడు టిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులను మోసం చేసిందని కాంగ్రెస్ పార్టీని నమ్మితే ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం పెన్షన్ హామీ ఇచ్చిందని ఇప్పటివరకు ఎలాంటి అమలు జరగలేదని అమలయ్యే వరకు తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా తనకు జిల్లా అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షుడు సామ అంజిరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# మహా న్యూస్ ఛానల్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గాదే శివ చౌదరి**



**కూకట్ పల్లి, జూన్ 28 (క్రైమ్ మిర్రర్) :** మహా న్యూస్ ఛానల్ పై బిఆర్ఎస్ పార్టీ అల్లరి ముక్కలు జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గాదే శివ చౌదరి అన్నారు. టీ న్యూస్ జర్నలిస్టు స్వేచ్ఛ వర్ణానికి గల కారణాలు వెలుగులోకి తీసుకురావాలని కోరుకుంటూ, వారి మరణానికి న్యాయం జరగాలని వాస్తవాలు బయటికి రావాలని దీన్ని కూడా మీడియాపై దాడిగానే పరిగణించి భవిష్యత్తులో ఇలాంటివి పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీసు వారిని కోరుతున్నాం అని జర్నలిస్టులకు రక్షణ అవసరమని గాదే శివ చౌదరి అన్నారు.



# తెలంగాణ మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని సన్మానించిన

**తెలంగాణ మైన్స్ ,ఇసుక లారీ యజమానుల సంఘం రాష్ట్ర కమిటీ**

**హైదరాబాద్, జూన్ 28(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించినతెలంగాణ మైన్స్ ఇసుక లారీ యజమానుల సంఘం రాష్ట్ర కమిటీ రాష్ట్రంలో ఇసుక మైనింగ్ విషయంలో నూతన పాలసీ విధానంపై వివరించడం జరిగినది అన్నారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వినియోగదారులకు అందుబాటు ధరలకు ఇసుక సరఫరా ఉంటుందని , అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్లకు ఉచితంగా ఇసుక అందుబాటులోకి ఉంటుందని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వము సంక్షేమ పథకాల విషయంలో రాజీ పడబోదని అర్హులైన పేద వర్గాల ప్రజలకు అన్ని రకాలుగా ఆదుకునేందుకు సిద్ధంగా ఉందని బడుగు బలహీన వర్గాల ఆర్థిక అభివృద్ధి తమ ధ్యేయమని తెలియజేశారు, రాబోయే కాలంలో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపియడమే మంత్రిగా నా బాధ్యతలని తెలియజేయడం జరిగినది, ఈకార్యక్రమంలో తెలంగాణ మైన్స్,ఇసుకలారి యజమానుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు,దామోదర్ గౌడ్, గౌరవ సలహాదారు వెన్నపూజ పరశురాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పందుల యాదగిరి గౌడ్, బాతుక శేఖర్ యాదవ్, సూర్వి చంద్రం గౌడ్, గోధుమ గడ్డ బాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకన్న,మల్లేష్, వివిధ సంఘాల నాయకులు పాల్గొనడం జరిగినది.

# ప్రైవేట్ విద్యపై వ్యాపారాన్ని అరికట్టాలి : సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్

**హైదరాబాద్, జూన్ 28(క్రైమ్ మిర్రర్):** డాక్టర్ ఇ నవీన్ నీకోలస్, ఐఏఎస్ డైరెక్టర్,పాఠశాల విద్యాశాఖ రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్,సమగ్ర శిక్ష తెలంగాణ, హైదరాబాద్ లోని వారి ఛాంబర్లో సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. తెలంగాణలో ప్రైవేట్ విద్యాసంస్థలలో జరుగుతున్న అక్రమలను, దోపిడీని ప్రభుత్వ పెట్టిన నిబంధనలను ఉలంఘీస్తున్న చౌటుప్పల్ లోని శ్రీ చైతన్య, నారాయణ, అంబిటస్, త్రినిటీ లలో అధిక ఫీజులు, భవనాలు అనుమతి లేకుండా నిర్వహిస్తున్న వారిపై చర్యలు చేపట్టలని కోరారు.



# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

కాంగ్రెస్ పార్టీ నాయకులు- చిలువేరు(పాల)- అంజయ్య



**సంస్థాన్ నారాయణపురం, జూన్ 28(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా అందిస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు చెలివేరు(పాల) అంజయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. రైతు భరోసాతో పాటు ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించేలా సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు రాబోయే రోజుల్లోనూ రైతాంగానికి సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు. రైతు భరోసా నిధులు విడుదల చేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికీ, మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికి అయినా ప్రతిపక్ష పార్టీ నాయకులు విమర్శలు మానుకొవాలని లేకపోతే ప్రజలే తగిన బుద్ధి చెపుతారని అన్నారు.

# జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

- సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్




**వాజేడు, జూన్ 28, (క్రైమ్ మిర్రర్ న్యూస్):** జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని వాజేడు మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ అన్నారు. ఈ సందర్భంగా రత్నం రాజేందర్ మాట్లాడుతూ కేంద్రంలో బీజెపి ప్రభుత్వం కార్మిక చట్టం 29ని రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని, ఈ లేబర్ కోడ్ లను కార్మికులకు నష్టం చేకూర్చే పద్ధతిలో తీసుకువచ్చిందని, వీటి వలన కార్మికులకు ఉన్న హక్కులను హరించి వేస్తుందని, కార్మికులు సంఘటితం అయ్యేందుకు సంఘాన్ని ఏర్పరచుకునేందుకు వీలు లేకుండా చేసిందని, కనీస వేతనాల చట్టాన్ని కూడా సవరణ చేసిందని కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ లాంటి సౌకర్యాలు లేకుండా చేస్తుందని, ఈ నాలుగు లేబర్ కోడ్ ల వలన కార్మికులు నష్టపోతున్నారని, దీనిపై దేశవ్యాప్తంగా సమ్మె జరుగుతుందని, ఈ సమ్మెలో వాజేడు మండలంలో ఉన్న స్కీమ్ వర్కర్లు, గ్రామపంచాయతీ వర్కర్లు, సంగటిత, అసంఘటిత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొప్పుల రఘుపతిరావు, కంబాలపల్లి కొండయ్య, సరిత, వసంత, లక్ష్మి, జ్యోతి, చెన్నం ఆదినారాయణ, పాల్గొన్నారు.

# అక్రమ వడ్డీ వ్యాపారస్తుల పట్ల ప్రజలు జాగ్రత్త -ఎస్పీ శరత్ చంద్ర పవార్




**నల్లగొండ ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** జిల్లాలో రైతులను, అమాయక ప్రజలను టార్గెట్ చేసుకొని కొందరు మోసగాళ్లు షేర్ మార్కెట్, రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు అంటూ, అధిక వడ్డీ ఇస్తామని ఆశ చూపి డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడుతున్నారని, అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని, అధిక వడ్డీ ఆశకు పోతే అసలుకే ఎసరు అవుతుందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎవరైనా అమాయక ప్రజలను, రైతులను అధిక వడ్డీ ఇస్తామని మభ్యపెట్టి వారి వద్ద నుండి డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. జిల్లాలో కొంత మంది ప్రజలు ఇండ్లు, భూములు, వ్యవసాయ భూములు, బ్యాంకులో బంగారం తాకట్టు పెట్టి డబ్బులు తీసుకొచ్చి మరీ, అక్రమ వ్యాపారాలకు అధిక వడ్డి ఆశకు డబ్బులు ఇస్తున్నారని, వారు మొదటగా కొంత మొత్తంలో ఇస్తూ ఆశ చూపించి పెద్ద మొత్తంలో డబ్బులు ఇవ్వగానే మోసాలకు గురి చేస్తారని, అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. సొంత చుట్టాలు, చుట్టూ పక్కన వాళ్ళను ఎంచుకొని మన మధ్యలో ఉంటూ, అతను ఎక్కడికి వెళ్ళడు మనవాడేనని నమ్మిస్తూ, వ్యాపారాలు చేస్తున్నారు కొంతమంది ఘరానా మోసగాళ్లు. అలాంటి వారి స్తోమతను గమనించి పెట్టుబడి పెట్టాలని సూచించారు. ఎవరైనా ఫైనాన్స్ వ్యాపారాలు కానీ ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే, కఠినమైన చర్యలు తీసుకుంటూ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుంటూ, అధిక వడ్డీలను వసూలు చేస్తూ, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ లైసెన్స్ లేకుండా వడ్డీ వ్యాపారం నిర్వహించడం చట్టరీత్యా నేరమని తెలియజేస్తూ, వడ్డీకి డబ్బులు ఇచ్చి దానికి బదులుగా భూమిని తమ పేర్లపై సేల్ డీడ్లను చేసుకోవడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో సైబర్ నేరాల పట్ల అనేక అవగాహన సదస్సులు కల్పించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లాలో ఎవరైనా అధిక వడ్డీలు వసూలు చేసినా, అధిక వడ్డీలు ఇస్తామని మభ్యపెట్టి డబ్బులు వసూలు చేసినా, అలాంటి వారి వివరాలు స్థానిక పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించాలని ఆయన కోరారు.

# శరవేగంగా విస్తరిస్తున్న చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధిపై మునుగోడు క్యాంపు కార్యాలయంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్



ప్రకారం నిర్ణయించిన తాగునీటి కేటాయింపుల ప్రకారం మాత్రమే ఇప్పటికీ తాగునీరు వస్తుందని.. కానీ ఇటీవల గుణాత్మకంగా జనాభా పెరగడంతో ఆ త్రాగునీరు సరిపోవడంలేదని ఎమ్మెల్యే దృష్టికి స్థానిక నాయకులు తీసుకొచ్చారు... ప్రస్తుతం లక్ష జనాభా నివసిస్తున్న చౌటుప్పల్ పట్టణానికి, అదేవిధంగా మరో 30 సంవత్సరాల భవిష్యత్తుకు సరిపడే విధంగా త్రాగునీరు అందించడానికి శివన్న గూడెం రిజర్వాయర్ నుండి నీటిని తీసుకురావడానికి డిపిఆర్ సిద్ధం చేస్తున్నామని రాజ్ గోపాల్ రెడ్డి తెలిపారు... రాబోయే కాలంలో చౌటుప్పల్ జనాభా 5 లక్షల వరకు చేరుకునే అవకాశం ఉందని, ఒకవైపు ఇండస్ట్రియల్ పార్కు పూర్తయితే వేలాదిమంది ఉపాధి కోసం చౌటుప్పల్ కు వస్తారని, హైదరాబాద్కు దగ్గర ప్రాంతం కావడంతో ఎక్కువ సంఖ్యలో చౌటుప్పల్ ప్రాంతంలో నివాసం ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో భవిష్యత్తులో ఎంత జనాభా పెరిగినా కూడా ఆ జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పన ఉండేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తామన్నారు.. ప్రస్తుతం జీవన ప్రమాణాలు పెరిగిపోతున్నాయని పెరుగుతున్న జీవన ప్రమాణాలకు అనుగుణంగానే మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు.. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న లక్కారం చెరువు, ఊర చెరువు నాగులకుంట చెరువులకు వచ్చే మురుగునీరుని బైపాస్ చేసి ఆ చెరువుల్లో వర్షపు నీరు నిలిచేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. చెరువులను సుందరీకరించుకోవడం వల్ల పట్టణంలో నివసించే కుటుంబాలు ఆహ్లాదకరంగా గడపడానికి వీలుంటుందన్నారు... ఈ సమీక్ష సమావేశంలో చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ వెంకటేశ్వరరావు, డి ఈ మనోరమ, చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని అన్ని వార్డుల ముఖ్య నాయకులు పాల్గొన్నారు







# ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్ట్ జన్మదిన వేడుకలు

**కోదాడ జూన్ 27 ( క్రైమ్ మిర్రర్):** జర్నలిస్టు వృత్తికి వన్నె తేస్తున్న వెంకటరత్నం... ఎమ్మెల్యే పద్మావతి రేడ్డి జర్నలిస్టుగా ప్రజా దీవెన దినపత్రిక ఇంచార్జ్ బంక వెంకటరత్నం సేవలు ప్రశంసనీయమని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రేడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వెంకటరత్నం జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. ఆరు పదుల వయసు దాటిన అవిశ్రాంతంగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండే బాధ్యతమైన జర్నలిస్టు వృత్తిలో ఉంటూ వెంకటరత్నం సేవలు అందిస్తున్నారని కొనియాడారు. వెంకటరత్నం ని ఆదర్శంగా తీసుకొని విలేకరులు జర్నలిస్టు వృత్తికి వన్నె తేవాలన్నారు. వెంకటరత్నం నిండు నూరేళ్లు జర్నలిస్టుగా సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి కేక్ తినిపించి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు కారింగుర అంజన్న గౌడ్, సోంపం గణేష్, పెడమర్తి గాంధీ, మాతంగి సురేష్, కాసర్ల సత్యరాజు, వేపూరి సుధీర్, కుడుముల సైదులు, సంపత్, వాసు, ఆళ్లూరి చరణ్, శివ, సైదులు,నజీర్

# ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ

మిర్యాలగూడ, జూన్ 27 (క్రైమ్ మిర్రర్): మిర్యాలగూడ మండలం సుబ్బారెడ్డిగూడెం గ్రామపంచాయతీలో నూతన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక లబ్ధిదారులు పాల్గొని భావోద్వేగంతో స్పందించారు."గత 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో పేదలకు ఒక్క ఇల్లు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టారు. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆశీర్వాదంతో మా కల నిజమవుతోంది" అని వారు అన్నారు. పేదవాడికి కూడు %-% గూడు కావాలన్న అభిమతంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తోందని పేర్కొన్నారు.ఇందిరమ్మ రాజ్యం బడుగు, బలహీన వర్గాల కోసం నిరంతరం పనిచేస్తోందని నేతలు పేర్కొన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ యమునా, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండ్రెడ్డి బుచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు వంగాల కృష్ణారెడ్డి, తిప్పన రామ్ రెడ్డి, తిప్పన రవీందర్ రెడ్డి, జెట్టి చంద్రయ్య, మంద సైదులు, గ్రామ కార్యదర్శి రేవతి, పోలే రవి, మట్టయ్య, కూరాకుల నాగరాజు, సత్యం, రామంజి వినయ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# అయ్యా... కలెక్టర్ గారు..! ఇదేనా సార్ న్యాయం..?

**సస్పెన్షన్ పై "స్టే ఆర్డర్ ఒక్క రోజులో అమలు"**

**ఏడు నెలలైనా అమలుకు నోచుకోని "లోకాయుక్త ఆర్డర్"**

**కోటి రూపాయల రికవరీ ఇంకెప్పుడు సార్...??**

**నిధుల దుర్వినియోగంపై మీ విచారణ జాడేది సార్...???**




**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** అయ్యా... జిల్లా కలెక్టర్ గారు ఇదేనా సార్ మీ న్యాయం అంటూ జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామస్తులు శనివారం జిల్లా కలెక్టర్ కు వినూత్న వినతి పత్రం అందజేశారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేయడానికి జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ బుగ్గారం వచ్చారు. కార్యక్రమం ముగిసిన అనంతరం వెళ్లిపోతూ జిల్లా కలెక్టర్ ఎక్కిన కారు వరకూ గ్రామస్తులు వెళ్ళి ఒక వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం లో విధంగా అడిగారు.

- బుగ్గారం గ్రామ పంచాయతీలో జరిగిన "భారీ నిధుల దుర్వినియోగం పై" మీరు చట్టబద్ధంగా ఎందుకు స్పందించడం లేదు సార్.
- **సర్పంచ్ సస్పెన్షన్**

"స్టే ఆర్డర్" ఒక్క రోజులో అమలు చేస్తరు - ఏడు నెలలు అవుతున్నా గౌరవ "లోకాయుక్త ఆర్డర్" ఎందుకు అమలు కావడం లేదు సార్.

- మేము ఎన్ని పిర్యాదులు చేసినా "బుట్ట దాఖలేనా" సార్
- కోటి రూపాయల "రికవరీ ఇంకెప్పుడు" సార్.
- న్యాయస్థానం ఆదేశించినా...... "క్రిమినల్ కేసులు" ఎందుకు నమోదు కాలేదు సార్.
- లోకాయుక్త ధర్మ పీఠం ఇచ్చిన ఆర్డర్ ప్రకారం మా గ్రామ పంచాయతీ పై "మీ పర్సనల్ విచారణ" ఇంకెప్పుడు సార్.
- అవినీతి - అక్రమాలకు పాల్పడి

మీ ఆదేశాలను, న్యాయ స్థానం తీర్పులను సైతం "భే ఖాతర్ చేసిన ఎంపివో అఫ్జల్ మియా" పై చర్యలు ఏవి సార్.

- దొంగ ఎంబి రికార్డులు సృష్టించి ఇచ్చిన "ఆర్ డబ్లుఎస్ ఎ.ఈ. వివేక్ పై" చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు సార్.
- అవినీతికి పాల్పడి తప్పుడు విచారణ నివేదికలు అందజేసిన "డిఎల్పివో లు కనకదుర్గ, శ్రీనివాస్ (గుప్తా) లపై" చర్యలు ఎందుకు లేవు సార్.
- అవినీతి - అక్రమాలకు పాల్పడి నిధుల దుర్వినియోగాన్ని ప్రోత్సహిస్తూ.... "ఐదున్నర ఏండ్లుగా" విధుల్లో, వారికున్న బాధ్యతల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన "జిల్లా పంచాయతీ అధికారులపై" చర్యలు ఎందుకు లేవు సార్.
- గౌరవ తెలంగాణ "రాష్ట్ర సమాచార కమీషన్ తీర్పులకు" కూడా ఎందుకు స్పందించడం లేదు సార్
- ఆర్టీఐ దరఖాస్తులకు, అప్పీల్ లకు కూడా "సమాచారం ఎందుకు ఇవ్వడం లేదు" సార్
- నిధులు మింగడమే కాకుండా అనేక అక్రమాలకు పాల్పడ్డ "పంచాయతీ కార్యదర్శి నరేందర్ ను" ఎందుకు సస్పెండ్ చేయలేదు సార్
- మా ఒక్క ఊరు పరిస్థితే ఇలా ఉంటే.... ఇక జిల్లా అంతటా ఎలా ఉందో....? "ఊహించగలమా" సార్.

అయ్యా... ఇప్పటికైనా మా మీద కనికరించి మా బుగ్గారం గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై బాధ్యులందరి మీద మా యొక్క పిర్యాదు మేరకే... "క్రిమినల్ కేసులు" నమోదు చేయించి, ప్రజా ధనం రికవరీ చేయాలని, "మీరు పర్సనల్ గా విచారణ జరిపి" వాస్తవాలను, పూర్తి దుర్వినియోగాన్ని బయట పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాయొక్క ప్రార్థన అంటూ.వినతి పత్రంలో కోరారు.

**తెలంగాణ జనసమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు**

చుక్క గంగారెడ్డి, మండల అభివృద్ధి కమిటి యొక్క కోర్ కమిటి వైస్ చైర్మన్ పెద్దనవేని రాగన్న, విడిసి ఉపాధ్యక్షులు సుంకం ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి పెద్దనవేణి రాజేందర్, పరుమాల చిలుకయ్య, సత్తయ్య లతో పాటు పలువురు గ్రామస్తులు ఉన్నారు.

# వాజేడు నాగారంలో వైద్య శిబిరం

**వాజేడు, జూన్ 28, (క్రైమ్ మిర్రర్ న్యూస్):** ములుగు జిల్లా వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిదిలోగల మండల కేంద్రంలోని వాజేడు నాగారం గ్రామంలో వైద్యాధికారి మధుకర్ ఆధ్వర్యంలో శనివారం మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధుల పట్ల ఇంటింటికి వైద్య సర్వే నిర్వహించి శివాలయం వీధిలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి 36 మంది రోగులను పరీక్షించి మందులను పంపిణీ చేశారు. పరీక్షించుకున్న వారిలో గర్భవతులు, బాలింతలు, క్షయ వ్యాధి, రక్తపోటు, మధుమేహం వంటి వారు ఉన్నారు. అలాగే కాలి ప్రదేశంలో వర్షపు నీరు పేరుకుపోయి ఉండడంతో ఆ నీటిలో తిమోపాస్ మందును చల్లారు. గ్రామంలోని ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, దోమలు, ఈగల ద్వారా వ్యాపించు వ్యాధులపై అవగాహన కల్పించి, కాచి చల్లార్చిన నీరు త్రాగాలని, దోమతెరలను వాడాలని, తీసుకోవలసిన జాగ్రతల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధుకర్, హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు, పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధి కోసం గ్రామ ప్రజలు ఏకం కావాలి



**గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా దామెర గ్రామ సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** గ్రామాల అభివృద్ధి కోసం దామెర గ్రామంలో పర్యటించి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి గ్రామ అభివృద్ధి కోసం ప్రజలందరూ ఏకం కావాలని అందరూ కలిసి దామెర గ్రామాన్ని మోడల్ గ్రామంగా చేయాలని మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని దామెర గ్రామంలో శనివారం ఎమ్మెల్యే మండల సిబ్బందితో గ్రామ నాయకులు, కార్యకర్తలతో గ్రామం మొత్తం కలిసి తిరిగి గ్రామ సమస్యలను తెలుసుకున్నారు. కరెంటు లూస్ లైన్స్ గృహాల దగ్గర ఉండటంతో వాటిని వెంటనే మార్చాలని విద్యుత్ ఏ ఈ నీ ఆదేశించారు. అలాగే గ్రామాలలో పెరిగిన రద్దీన్ దృష్టిలో పెట్టుకొని రోడ్లు డ్రైనేజ్ కరెంట్ పోల్స్ కరెంటు లైన్స్ తాగునీటి పైప్ లైన్లు శాశ్వతంగా పకడ్బందీగా అభివృద్ధి చేసుకోవాలన్నారు. గ్రామీణ వాతావరణం ఉట్టి పడాలంటే గ్రామాలలో గ్రామ పరిసరాలలో మొక్కలు నాటాలని అన్నారు. గల్లి గల్లి తిరుగుతూ గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్నాయో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానీ నిరుపేదల ఇండ్లకు వెళ్లి రెండో విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు. చుక్క నీరు నిలవకుండా డ్రైనేజ్ సిస్టం అభివృద్ధి చేయాలని గ్రామ కార్యదర్శిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి,ద జిల్లా నాయకులు రఘుపతి రెడ్డి, పూల వెంకటయ్య, మాజీ జడ్ పి టి సి ఎలు గోటి వేంకటేశ్వర్ రెడ్డి, మండల నాయకులు సంజీవరెడ్డి (రాజు) దామెర మాజీ సర్పంచ్ యాదగిరి, గ్రామ సీనియర్ నాయకులు నరసింహ చారి, పొలగొని శ్రీను, బత్తుల వెంకటయ్య, వివిధ గ్రామాల నుంచి వచ్చిన మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దొండపాడు లో జల్సా లకు అలవాటు పడిన గంజాయి ముఠా పట్టివేత

**కోదాడ జూన్ 28 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ: ఐదుగురు స్నేహితులు జల్సాలకు అలవాటు పడి గంజాయికి బానిసై డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో గంజాయి అమ్ముతున్నారనే సమాచారం మేరకు కోదాడ, చింతలపాలెం, పోలీసులు పట్టుకున్నారు. శనివారంరూరల్ సీఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డిఎస్పి శ్రీధర్ రెడ్డి వివరాలు వెల్లడించారు.చింతలపాలెం మండలానికి చెందిన మూడవత్ అశోక్, కొత్తపల్లి నాగరాజు,నంబూరి రత్నాకర్ రెడ్డి,వేముల నాగరాజు, కేతవరపు సాయి, ఐదుగురు వ్యక్తులు అక్రమంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా సీలేరు గ్రామానికి వెళ్లి అక్కడి గుర్తుతెలియని వ్యక్తుల నుండి ఐదు కేజీల గంజాయిని తీసుకొచ్చారని,ఆ గంజాయి దొండపాడు గ్రామంలోని బొడ్డు బసవయ్య కాలనీలో ఉన్న మధిర లక్ష్మీరెడ్డి నివాసంలో దాచి పెట్టారని తెలిపారు. కేతవరపు సాయి తన దగ్గర ఉన్న రెండు కేజీల గంజాయితో తన బైక్ పై పారిపోయాడని, మిగిలిన నలుగురిని పట్టుకున్నామని తెలిపారు. వారి వద్ద నుండి ఒక స్కూటీ నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నేరస్తులను కోర్టులో హాజరు పరచడం జరిగిందనీ అన్నారు.కోదాడ రూరల్ సిఐ రజిత రెడ్డి, చింతలపాలెం ఎస్సై సందీప్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ లింగరాజు, కానిస్టేబుల్ భాస్కర్, అమృతయ్య, కవి రాజు, శ్రీకాంత్ లను డిఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా చాకచక్యంగా నిందితులను పట్టుకున్న వారికి సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ రివార్డులు ప్రకటించినట్లు కోదాడ డి.ఎస్.పి తెలిపారు

# భూ భారతి చట్టంలో ప్రతి సమస్యకు పరిష్కారం

న్యాయ సాగు యాత్రలో భాగంగా శనివారం సాయంత్రం నాంపల్లి మండల కేంద్రంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రైతులు ఏ భూమిలో ఎటువంటి అనువైన పంటలు పండించాలో ఆ విధమైన విత్తనాలను ప్రభుత్వం అందుబాటులో ఉంచుతుందని రైతులు నకిలీ విత్తనాలను కొనుగోలు చేయకుండా ప్రభుత్వం అందించే విత్తనాలను ఉపయోగించి లాభాలు పొందాలని కోరారు. రైతుల కోసం ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టం 20- 25 ను తీసుకువచ్చి రైతులకు అన్ని రకాల భూ సమస్యలను పరిష్కరించే దిశగా లీప్ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. భూభారతి చట్టం నిపుణుడు భూమి సునీల్ మాట్లాడుతూ భూమి విత్తనము సాగు పై రూపొందించిన చట్టాలను ప్రతి రైతు ఉపయోగించుకుని పంట ద్వారా నష్టపోకుండా సమాజంలో రైతే రాజుగా ఉండాలని కోరారు. రైతులు పలుసమస్యలపై సునీల్ ను అడిగారు. భూభారతి చట్టంలో ప్రతి సమస్యకు పరిష్కారం ఉందని సాగు చట్టాలపై ప్రతి రైతుకు అవగాహన కలిగి ఉండాలని



సూచించారు. సాగుయాత్ర ద్వారా ప్రతి రైతుకు అందించిన కరపత్రం 10 మంది రైతులకు చేరేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీయన్ రెడ్డి, మునుగోడు డివిజన్ వ్యవసాయ అధికారి వేణుగోపాల్ , నాంపల్లి మాజీ ఎంపీపీ ఏడు దొడ్ల రవీందర్ రెడ్డి ,నాంపల్లి ఏవోలు శివ ,హరిప్రసాద్, సీనియర్ జర్నలిస్టు శిరం దాస్ ప్రవీణ్ కుమార్ సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ కంచుకోట్ల సుభాష్, అడ్వకేట్స్ కోరే శ్రీనివాసులు, కోరే కిషన్, రైతులు ఈద శేఖర్, మోహన్ రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.



# పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**కోదాడ జూన్ 28 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ: అనంతగిరి మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామం నందు నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ కార్యాలయం అంగన్వాడి పాఠశాల భవనాలను కోదాడ శాసనసభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డి ప్రారంభోత్సవం చేసినారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల శ్రేయస్సుకోసం నిత్యం అభివృద్ధి కార్యక్రమాలను చేస్తుందని ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని 20 లక్షల రూపాయలతో విధులతో నిర్మించామని అంగన్వాడి పాఠశాల భవనాన్ని 12 లక్షల రూపాయల నిధులతోనిర్మించినట్లు తెలిపారు. కోదాడ నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాల ను దశలవారీగా అభివృద్ధి చేస్తానని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సమక్షేమ పథకాలను అర్హులైన పేద ప్రజలకు అందిస్తామని తెలిపారు ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గడపగడపకు సమక్షేమ పథకాల అందేలా చూడాలని తెలిపారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి కొండపల్లి వేణు, డేగ కొండయ్య , అనంతగిరి మాజీ ఎంపీపీచుండూరు వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్, సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు వెంపటి వెంకటేశ్వరరావు ,సొసైటీ చైర్మన్ బుర్ర వెంకటేశ్వర్లు, మత్స్య సహకార సంఘం చైర్మన్ కంటూ నాగర్జున, మాజీ సర్పంచ్ గుడుపూరి పున్నయ్య కాంగ్రెస్ పార్టీని నాయకులు ఈదుల కృష్ణయ్య, గద్దె వేణు, పంచాయతీరాజ్ ఏఈ సాయి పంచాయతీ కార్యదర్శి సిబ్బంది కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో యువతి వీరంగం..

బంజారాహిల్స్, జూన్ 28: పీకలదాకా మద్యం సేవించి పక్క ఫ్లాట్‌లోని యువతితో గొడవకు దిగడంతో పాటు అడ్డుకునేందుకు వచ్చిన పోలీసులపై ఓ యువతి వీరంగం సృష్టించింది. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12లోని శ్రీరాంనగర్‌లో నివాసం ఉంటున్న అలిస్ జోసెఫ్ (26) అనే యువతి గతంలో ప్రైవేటు సంస్థలో అకౌంటెంట్‌గా పనిచేస్తుండేది. ఇటీవల వేరే ఉద్యోగం కోసం వెతుకుతోంది. కాగా తెల్లవారుజామున 2గంటల ప్రాంతంలో పీకలదాకా మద్యం సేవించి ఫ్లాట్‌కు వచ్చిన అలిస్ జోసెఫ్ తన పక్కింటి ఫ్లాట్ డోర్‌ను కొట్టింది. దానిలో నివాసం ఉంటున్న బెంగాల్‌కు చెందిన నేహా థాపా అనే యువతితో గొడవకు దిగింది. సుమారు అరగంటపాటు న్యూసెన్స్‌కు పాల్పడడంతో పాటు డయల్ 100కు ఫోన్ చేసిన అలిస్ జోసఫ్ తన పక్కింట్లో గంజాయి అమ్ముతున్నారంటూ చెప్పింది. దీంతో హుటాహుటిన అక్కడకు చేరుకున్న పోలీసులు సోదా చేయగా అలాంటి అనవాళ్లు లభ్యం కాలేదు. అప్పటికే మద్యం మత్తులో తూగుతున్న అలిస్ జోసఫ్ పోలీసులపై నోరుపారేసుకోవడం తోపాటు గదిలోకి వెళ్లి గొళ్లెం పెట్టుకుంది. ఇంట్లోని కిచెన్‌లో గ్యాస్ స్టవ్‌ను తెరిచి గ్యాస్ ఓపెన్ చేసింది. అంతటితో ఊరుకోకుండా నిప్పు వెలిగించడంతో మంటలు చెలరేగాయి. దీంతో బయటున్న పోలీసులతో పాటు ఇంటి యజమాని, స్థానికులు కలిసి తలుపులు బద్దలు కొట్టి మంటలు అర్పారు.